

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

జూన్ 19 - 25 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 20 | పేజీలు : 8

## యువత సన్మార్గంలో నడవాలి

### చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### జిల్లా సెషన్స్ జడ్జి హరి హరనాథ శర్మ









**ఏయూ న్యూస్, జూన్ :** యువత సన్మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా జడ్జి హరిహరనాథశర్మ సూచించారు. జూన్ 25న ఆంధ్రాయూనివర్సిటీ ప్రాంగణంలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి హరిహరనాథ శర్మ మాట్లాడుతూ యువత మంచి స్నేహితులను కలిగి ఉండాలని, అదే విధంగా మంచి అలవాట్లు కలిగి ఉండాలని సూచించారు. యువతకు అర్థమయ్యే రీతిలో సినిమాలలోని

తరువాయి 2లో

### విద్యార్థులు ప్రతిభ సాధించడాన్ని

## ఛాలెంజ్‌గా తీసుకోవాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



వివరాలు 5లో

### కెరీర్ అడ్వాన్స్ స్కీమ్(సీఏఎస్)లో

## అసోసియేట్‌ప్రొఫెసర్లుగా 33 మందికి పదోన్నతులు



వివరాలు 5లో

### ఏయూ పరీక్షల విభాగం

## కోఆర్డినేటర్ల నియామకం



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ స్పాట్ వేల్యూయేషన్ యుజి, పిజి ప్రొఫెసినల్ ఎగ్జామినేషన్స్ చీఫ్ కోఆర్డినేటర్‌గా ఇంజనీరింగ్ గణిత శాస్త్ర ప్రొఫెసర్ షేక్ కలిషవలి నియమితులయ్యారు. కోఆర్డినేటర్‌గా గణిత శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ ఎన్. రామకృష్ణ,

తరువాయి 2లో



## ఏయూకు ప్రతిబింబమే ఏయూ లుక్స్

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే ప్రతి కార్యక్రమం తెలియజేస్తూ ఏయూ లుక్స్ వారంతపు బులిటెన్ ఏయూకే ప్రతిబింబంగా నిలుస్తుందని ఏయూ

తరువాయి 2లో

## డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్‌కు ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో రొమ్ము కాన్సర్ పై పరిశోధన చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్శిటి ఉపకులపతి డాక్టర్ పి. శ్యామ్ ప్రసాద్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్యపి. వి. జి. డి. ప్రసాదరెడ్డి నంచి డాక్టరేట్ ఉత్తర్వులను డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ స్వీకరించారు. హ్యూన్ జెనిటిక్స్ విభాగం సీనియర్

తరువాయి 2లో

# యువత సన్మార్గంలో నడవాలి

మొదటి పేజీ తరువాయి

అంశాలను ఉదాహరణగా సూచిస్తూ ఆయన ప్రసంగం కొనసాగించారు. కమల్ హాసన్ నటించిన విక్రమ్, అల్లు అర్జున్ నటించిన అల వైకుంటపురం, మహేష్ బాబు నటించిన సరిలేరు నీకెవ్వరు వంటి సినిమాలలోని అంశాలను ఉదాహరణగా వివరించారు. అనంతరం మాదక ద్రవ్యాల విషయమై కొన్ని న్యాయపరమైన అంశాలను వివరించారు. మత్తు పదార్థాలను ప్రోపర్ యూజ్, ఎబ్యూజ్, మిస్‌యూజ్ అనే మూడు అంశాల గురించి వివరించారు. ఏ సందర్భంగా ఎంత శిక్ష పడుతుంది అనే అంశాలను కూలంకశంగా తెలిపారు. ఉత్తేజాన్ని కలిగించే మాదక ద్రవ్యాలు తయారీ, సరఫరా, వినియోగదారుడు అనే ముగ్గురిపైనా ప్రభావం చూపుతాయన్నారు. తయారీ సరఫరా పరిమితికి మించి చేస్తే వారు శిక్షార్హులని తెలిపారు. అదే విధంగా వైద్యుల సలహా మేరకు, పరిమితికి లోబడి వినియోగించాలని గాని వాటిని దుర్వినియోగం చేయకూడద న్నారు. అలా చేసిన వారు కూడా శిక్షార్హుఉలేనని పేర్కొన్నా రు. సెక్షన్ 64ఎ ప్రకారం మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు, చికిత్స పొందేందుకు అంగీకరిస్తే అతని చికిత్స అందజేయడంతో పాటు శిక్ష నుండి మినహాయింపుఇస్తారని తెలిపారు. అంతకు ముందు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగడంతో పాటు ఎదుటి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పుడు వేదిక పైన కూర్చున్న ప్రముఖులంతా ఒకప్పుడు ఏయూ విద్యార్థులేనని గుర్తు చేశారు. ముఖ్యంగా జిల్లా జడ్జి హరిహరనాథ్ శర్మ ప్రస్తుతం ఏయూలో పీహెచ్‌డీ చేస్తున్నా రని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఏయూలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేశామని, ఇప్పటికీ కొనసాగిస్తు న్నామని పేర్కొన్నారు. జీవితం దేవుడిచ్చిన వరం. ఇక్కడున్న వారంతా యువకులు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీ లించి మంచి విషయాలను మాత్రమే ఆకలింపు చేసుకో వాలని, చెడువల్ల వచ్చే ఇబ్బందులు, నష్టాలు తెలుసు కోవాలని సూచించారు. పూర్వం మనిషి జీవన ప్రమాణం 65 నుండి 70 సంవత్సరాలు ఉండేదని, ప్రస్తుతం ఉన్న



టెక్నాలజీ ప్రకారం జీవన ప్రమాణం మత్తు పదార్థాలకు బానిస కాకపోతే 110 సంవత్సరాలని సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ఒక్కో ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని సూచించారు. అందుకు ఉదాహరణ మన చేతి వేలి ముద్రలే అన్నారు. ప్రపంచంలోని కోట్లాది జనాభాలో ప్రతి ఒక్కరికీ విభిన్నమైన వేలి ముద్రలు ఉంటాయని సూచించారు. ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు చేసుకొని భవిష్యత్తును ప్లాన్ చేసుకోవాలన్నారు. సే నో టు డ్రగ్స్ అనే అంశంపై విద్యార్థు లతో పాటు, వారి తల్లిదండ్రులు కూడా అవగాహన పెంచు కోవాలన్నారు. త్వరలోనే ఏయూ విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. మనలో ఇన్సిపిరేషన్ తీసుకొచ్చేందుకు తరచూ ప్రముఖుల ప్రసంగా లు, ప్రముఖులు రాసిన పుస్తకాలు చదవాలని సూచించారు. యువత సరైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని సన్మార్గంలో నడిస్తే తప్పకుండా సాధిం చగలరని పేర్కొన్నా రు. యువత ఏంగ్జైటీ, డిజార్డర్, అన్‌వాంటెడ్ కంపే రిజన్‌ను నుండి బయటకు రావాలని సూచించారు. ఎవరైతే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కలిగి ఉంటారో వారు అనుకున్నది సాధించగలరన్నారు. సమాజం తో కలసి మెలసి ఉండి సమా జంలోని సమస్యలు తెలుసు కొని, వాట పరిష్కారానికి సూచనలివ్వాలని తెలిపారు. ఏయూలో అద్యాపకులు, సిబ్బంది ఇక్కడి విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఏయూలో చదివే ప్రతి ఒక్కరిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఏయూ ఇంజినీరింగ్ హాస్టల్ ఆవరణలో 72 ఎకరాల్లో పేరుకు పోయిన తుప్పలను దాతల సహాయంతో తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చెడు అలవాట్లకు ఈ ప్రాంతాన్ని వాడుకొనే వారు తప్ప అందరూ అభినందించారని తెలిపారు. ఏయూలో చదివిన ప్రతి ఒక్కరి తోనూ ఒక మొక్క నాటిస్తామని, వారు ఇక్కడ చదివినంత కాలం ఆ మొక్క సంరక్షణ వారు చూసుకుంటారని, చదువు పూర్తై వెళ్లే టప్పుడు ఆ మొక్క శాశ్వతంగా ఆ విద్యార్థి పేరుతో బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతకు ముందు జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సమస్యలు కూడా ఉంటాయని, విశాఖలో మాదక ద్రవ్యాలు విక్రయం, వాడకం కూడా సమస్లే అన్నారు. ఈ సమస్య పరిష్కారిం చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న విశాఖనగరంలో ఇటువంటి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత చెడు పై ప్రయోగాలు చేస్తే జీవితం నాశనం అవుతుందని, అదే మంచి విషయాలపై ప్రయోగాలు చేస్తే జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకోవచ్చని సూచించారు.

సి.భాస్కరరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని, పిల్లలకు లాలనగా మంచి విషయాలు చెప్పాలిగాని, అనుమానిస్తే వారు చెడి పోయే ప్రమాదం ఉందన్నారు. పిల్లలను సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు.

ఢిల్లీ మాజీ డీజీపి ఎస్.వాసుదేవరావు మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానం ఆ వ్యక్తి యొక్క అలవాట్లపై ఆధాం పడి ఉంటుందన్నారు. ది పవర్ ఆఫ్ హేబిట్ అనే పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. జీవితంపై స్నేహి తుల ప్రభావం ఉంటుందన్నారు. ఆకర్షణీయమైనవి, హితమై నవి అనే రెండు మార్గాలు ఉంటాయని, ఆకర్షణీయమైన వాటి వైపు కాకుండా, హితమైనవి ఎన్నుకుంటే జీవితం ఆనందమయంగా ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ వలన వచ్చే అనర్థాలపై పుస్తకం ప్రచురించాలని సూచించారు. ఏ సమస్య ఐనా అందరి సహకారంతోనే పరిష్కారం అవుతుం దని తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మేఘాలయ మాజీ డీజీపీ జి.హరిప్రసాద్, ఏయూ ఎన్ఎస్ఎస్ కో.ఆర్డినేటర్ హరనాథ్, సూర్యనారాయణ తదితరులు మాట్లాడారు. అంతకు ఏయూ, న్యాయ విజ్ఞాన సంస్థ రూపొందించిన రెండు వీడియోలను ప్రదర్శించారు.

## డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్‌కు ఏయూ డాక్టరేట్

మొదటి పేజీ తరువాయి

ఆచార్యులు జి. సుధాకర్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ వస్కులర్ ఎండోథైవల్ గ్రోత్ ఫాక్టర్, ఐఎల్ 18 జీన్ పాలిమరిజం అండ్ రిస్క్ ఆఫ్ బ్రెస్ట్ కేన్సర్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. సమాజానికి ఉపయుక్తంగా నిలచే అత్యంత ఆవశ్యకత అంశంపై పరిశోధన జరపడం పట్ల డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య జి. సుధాకర్ పాల్గొన్నారు.

## ఏయూ పరీక్షల విభాగం కో ఆర్డినేటర్ల నియామకం

మొదటి పేజీ తరువాయి

బౌతిక శాస్త్ర విభాగం ఆచార్యులు ఎస్ శ్రీనివాసరావు నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో ఉత్తర్వులు అందజేసారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, పాల్గొన్నారు.

## ఏయూకు ప్రతిబింబమే ఏయూ లుక్స్

మొదటి పేజీ తరువాయి

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. జూన్ 18న ఏయూ ప్రధాన కార్యా లయం ఎదురుగా ఏయూ లుక్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏయూ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్ర మాన్ని, నిర్వహించే కోర్సుల ప్రగతి, చేసుకున్న కొత్త ఒప్పందాలను ఈ బులిటెన్‌లో ప్రచురించే విధంగా తీర్చి దిద్దామన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూ లుక్స్‌కు విశే షమైన ఆధరణ లభిస్తుందన్నారు. ఏయూ లుక్స్ ను మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దేందుకు



కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్‌స్టీఫెన్, జర్నలిజం విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ, ఏయూలుక్స్ అడ్వైజర్ కమిటీ సభ్యు డు డాక్టర్ సీహెచ్ సత్యనారాయరణ పాల్గొన్నారు.






## ఏయూలో ప్రవేశం ఉన్నత చదువులకు బాట

**ఏయూ న్యూస్, జూన్ :**
ఏయూలో అడుగు పెడితే అది ఉన్నత చదువులకు సన్మార్గంగా ఉంటుందని విరియాల రామచంద్ర రావు తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానినికి చెందిన విరియాల రామచంద్రరావు ఏయూతో తనకు ఉన్న అనుబంధా న్ని పూర్వ విద్యార్థితో ఒక మాట తో ముచ్చటించారు.

అందరితోనూ వీఆర్ అని పిలువబడే విరియాల రామచంద్ర రావు ఆంధ్రా యూనివర్సిటీ గర్వించ దగ్గ గొప్ప ఉత్పత్తి. తక్కువ వయస్సు లోనే ఇంటర్ మీడియట్ పూర్తి చేసిన ఈయన ఇంజినీరిం గ్‌లో చేరేందుకు ఒక సంవత్సరం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ సమయం లో ఆయన బీఎస్‌సీ హానర్స్ చేశా రు. 1958లో మెకానికల్ ఇంజి నీర్‌గా చేరారు. అతను 1960, జనవరి 26 న ఏయూలో నిర్వహించిన రిపబ్లిక్ డే పరేడ్ కవాతులో పాల్గొన్నారు. 1962లో మెకా నికల్ ఇంజనీరింగ్‌లో పట్టా పుచ్చు కున్నారు. తన సహ విద్యార్థు లందరూ ఉద్యోగాల్లో చేరినప్పుడు, రావు ఎంటెక్‌కు వెళాలని నిర్ణయిం చుకున్నాడు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఐఐటీ పూర్తి చేశారు. అనంతరం ఇండస్ట్రీలో చేరాడు, 9 సంవత్స రాలు హిందుస్థాన్ మోటార్స్, మరి యు యుఐఇలో 17 సంవత్సరాలు ఇపిఐలో చేరాడు. 1989లో విశాఖపట్నంలోని బీహెచ్‌పీవీలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా ఎంపిక య్యారు. 48 సంవత్సరాల వయస్సు లో ప్రభుత్వ రంగంలోని అతి పిన్న వయస్కుడైన ఉద్యోగిగా గుర్తింపు పొందారు. 12 సంవత్సరాలు పని చేసిన తరువాత, అతను 2001లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసారు. ఈ కాలంలో, అతను 1996లో 8 నెలలు ప్రభుత్వ అనుబంధ సంస్థ టిఎస్ఎల్ (అలహాబాద్‌లోని త్రివేని స్ట్రక్చరల్స్ లిమిటెడ్) ఎండిగా పనిచేశారు. ఈ 38 సంవత్సరాల సేవలో అతను ఉక్కు, పెట్రోలియం, పెట్రో-కెమి కల్, ఎరువులు, అంతరిక్షం మొదలైన దాదాపు అన్ని రంగాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మరియు నిర్మాణ నిర్వహణలో విస్తృ తమైన అనుభవాన్ని పొందాడు. అత నికి అత్యంత ముఖ్యమైన మరియు



విరియాల రామచంద్రరావు

సంతృప్తికరమైన ప్రాజెక్ట్. ప్రాజెక్ట్ మేనేజర్‌గా 1978-83 సమయం లో ఇరాక్‌లో గ్రెయిన్ సిలో ప్రాజెక్ట్. ఆ సమయంలో భారతదేశంలో చాలా అరుదుగా తెలిసిన కాంక్రీట్ పంపులు మరియు ప్లేస్‌మెంట్ బూమ్‌లను ఉపయోగించి అతను సామూహిక శంకుస్థాపన చేసాడు.

81 సంవత్సరాల వయస్సులో, అతను ఇప్పటికీ 2014 నుండి పూర్వ విద్యార్థుల కార్యకలాపాలలో చురు కుగా సహకరిస్తున్నాడు. అతను రెండేళ్ల పాటు ఏయూ ఈసీ అధ్యక్షుడిగా పనిచేశారు.

ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థిగా చురుకుగా పని చేస్తున్నారు. ఇంజినీరింగ్ క్యాంపస్ వద్ద పూర్వ విద్యార్థుల భవన నిర్మాణానికి ఆయన ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇంజినీరింగ్ విద్యా ర్థులందరూ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానా లు అధిరోహించాలని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు గెస్ట్ ఫ్యాకల్టీగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## యోగాలో ప్రతిభ సాధించిన వారికి బహుమతులు




**ఏయూ న్యూస్, జూన్ :** యోగాలో ప్రతిభ సాదించిన వారికి రెక్టార్ ఆచార్య కె. సమత బహుమతి ప్రధానం చేసారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఏయూ యోగా విభాగంలో ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు యోగా సర్టిఫి కేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో యోగా విభాగం హెడ్ డాక్టర్ కె రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాహస క్రీడలలో ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులు

### అభినందించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, జూన్ :** ఇటీవల జరిగిన జాతీయ సాహస కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జూన్ 1 నుండి 14 వరకూ డెహరా డూన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జూన్ 21న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. ఈ కార్య క్రమంలో స్కౌట్స్ మాస్టర్ పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

### వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఏడీ జోషి



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో జూన్ 21న కమ్యూనికేటింగ్ రోడ్ సేఫ్టీ అనే అంశంపై అవగాహన కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఏడి జోషి మాట్లా డుతూ రోడ్డు భద్రతపై ప్రజలకు అధికారులకు అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథ మిక నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వలన రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీలో లైసెన్సింగ్ అధికా రులు నిబంధనలు ఖచ్చితంగా పాటిం చడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ మెల కువులపై యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విభాగాధిపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ రోడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం వలనే ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. వీ సాల్వ్ క్లబ్ మెంటర్ రీజనల్ డైరెక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, ఆల్ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రీజనల్ డైరెక్టర్ బీరేందర్ సింగ్ ఫర్త్యాల్, బీవీకే చైతన్య, పి.రాజేశ్వరి తదితరులు మాట్లాడారు.



## ఈ వారం డాక్టరేట్లు

## గ్రంథాలయ శాస్త్ర విభాగంలో సుధాకర్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీ గ్రంథాయల శాస్త్ర విభాగంలో సుధాకర్‌కు డాక్టరేట్ లభించింది. ఈయన ఆచార్య వి. ధనరాజు పర్యవేక్షణలో యూజర్ సేటిస్ఫేక్షన్ ఎబౌట్ లైబ్రరీ ఫెసిలిటీ అండ్ సర్వీసెస్ ఇన్ మండల పబ్లిక్ లైబ్రరీస్ ఇన్ సెంట్రల్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఏయూ ఈ పీహెచ్‌డీ ప్రధానం చేసింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రసీడింగ్స్ అందజేసి అభినందిం చారు.

## తెలుగు శాఖ విభాగంలో అప్పారావునకు డాక్టరేట్



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో అప్పికొండ అప్పారావుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో తొలి దశాబ్ది – ప్రజా సాహితి పత్రిక సాహిత్య సేవ, విశ్లేషణాత్మక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను అప్పారావుకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## తెలుగు శాఖ విభాగంలో ప్రతాప్‌నకు డాక్టరేట్



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్ర విశ్వవిద్యాలం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థి నీలం ప్రతాప్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో సతీష్ చందర్ కథలు – పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ప్రతాప్‌కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రతాప్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

## తెలుగు శాఖ విభాగంలో మానస కుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం లో తమరాన మానస కుమారికి డాక్టరేట్ లభించింది. ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో వివినమూర్తి కథలు – పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను మానసకుమారికి డాక్టరేట్ లభించిం ది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మానస కుమారికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## పోషకాహార శాస్త్రంలో కె.ఆర్ మాధురికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఆహారం, పొషకాహారం మరియు ఆహార శాస్త్రం విభాగం లొ పరిశొధన చేసిన కె.ఆర్. మాధురికి డాక్టరేట్ వచ్చింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాధురికి పిహేచ్‌డి ప్రొసీడింగ్ ఉత్తర్వులు అందించి అభినందనలు తెలిపారు.

## సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో డి.జె. కుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆధ్రవిశ్వ విద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్ విబాగం లొ పరిసొధన చేసిన డి.జె. కుమారికి డాక్టరేట్ వచ్చింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి. ప్రసాదరెడ్డి, కుమారికి పిహేచ్‌డి అవార్డు అందించి అభినందనలు తెలియజేసారు.

## ముసిరి బొంజుబాబుకు భౌతిక శాస్త్రంలో డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం బౌతిక శాస్త్రంలో ముసిరి బొంజుబాబునకు డాక్టరేట్ వచ్చింది. ఆచార్య కె.సమత పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి బొంజుబాబునకు పిహెచ్‌డి అవార్డు ప్రొసీడింగ్ ఇచ్చిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత పాల్గొన్నారు.









# నాడు-నేడుతో హర్షవర్ధన్ హాస్టల్ పనులు



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంతో చరిత్ర కలిగిన హర్షవర్ధన, వివేక్ విన్యాస్ పురుషుల వసతి గృహం పనులు నాడు - నేడుతో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వివిధ విభాగాల్లో పీజీ చదువుతున్న విద్యార్థులు హర్షవర్ధన, వివేక విన్యాస్, హాస్టల్ శిథిలావస్థకు చేరిందని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి విన్నవించారు. వెంటనే ఏయూ చీఫ్ ఇంజినీర్ ఆర్.శంకరరావుతో చర్చించి హాస్టళ్ల మరమ్మతులకు నాడు - నేడులో అంచనా ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారి ఈ రెండు హాస్టళ్లను పరిశీలించి శిథిలావస్థకు చేరిన వాష్ రూమ్‌లు, పెచ్చులూడిపోయిన శ్లాబ్, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు, విద్యుత్ వైరింగ్ తదితర మరమ్మతులకు గురైన పనులను పరిశీలించారు. అనంతరం ప్రతిపాదనలు తయారు చేసి, ఏయూ వీసీకి అందజేసి, ఈ ప్రతిపాదనను ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి మరమ్మతులు చేసేందుకు తీర్మానించారు.



ఈ పనులు త్వరిత గతిలో పూర్తి చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. నాడు – నేడు తో పనులు చేపట్టి జులై నాటికి విద్యార్థులకు ఆధునిక వసతులతో ఈ భవనం అందుబాటులోకి రానుంది. ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో మంది సివిల్ సర్వీస్, ఐపీఎస్, గ్రూప్ -1 శాస్త్రవేత్తలుగాను, స్థిరపడ్డారు. వీరంతా ఇక్కడకు వచ్చి తాము చదువుకున్న యూనివర్సిటీని, నివాశం ఉన్న హాస్టల్‌ను చూసి వెళుతూ ఉంటారు. ఈ పూర్వ విద్యార్థులు కూడా హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వీసీ దృష్టికి తీసుకు వచ్చారు.

## ఇదీ హాస్టల్ పరిస్థితి

ఎంతో మంది ఉన్నత చదువులకు నిలయమైన హర్షవర్ధన్ వివేకవిన్యాస్ హాస్టళ్ల పరిశ్థితి అధ్వానంగా ఉంది. ఫ్లోరింగ్, శ్లాబ్ పెచ్చులూడి పోయింది. ఏ సమయంలో శ్లాబ్ పెచ్చులు మీదపడతాయో అని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అదే విధంగా రూమ్‌ల తలుపులు, కిటికీలు పాడైపోయాయి. మరుగుదొడ్లు మరీ అధ్వానంగా తయారయ్యాయి. ప్రస్తుతం 160 మంది ఉండాల్సి హర్షవర్ధనలో 146 మంది, వివేక విన్యాస్ 90 మందికిగాను 71 మంది ఉంటున్నారు. విద్యార్థులు సరిపడా మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## నాడు - నేడ స్ఫూర్తితో మరమ్మతులు

ఈ పరిస్థితిలో ఉన్న హర్షవర్ధన్, వివేక విన్యాస్ హాస్టళ్లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాడు - నేడు స్ఫూర్తితో మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. నాడు - నేడు పథకం ద్వారా హాస్టళ్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. జులై మొదటి వారానికి ఈ హాస్టళ్లు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులు పూర్తయితే.. హర్షవర్ధనలో 160 మంది, వివేక విన్యాస్,లో 90మందికి పూర్తి స్థాయి వసతి సమకూరుతుంది.



## విద్యార్థుల ఆనందం

నాడు - నేడు పథకంలో హర్షవర్ధన, వివేక్ విన్యాస్ వసతి గృహాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన నేపథ్యంలో ఈ హాస్టల్ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం హాస్టల్ మరమ్మతులకు నాడు – నేడు పథకంలో ప్రతిపాదనలు తయారు చేసి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి తేనున్నాం. విద్యార్థులకు సరిపడా అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ మరమ్మతులు చేయడం వలన హాస్టల్ మరో 20 సంవత్సరాల వరకూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉపయోగకరంగా ఉంటుంది. తక్షణ మరమ్మతులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో పనులు నిర్వహిస్తున్నాం. ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చీఫ్ వార్డెన్ డాక్టర్ కె.రమేష్‌బాబు వార్డెన్ ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణ సూచనలతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

–ఆర్. శంకరరావు, చీఫ్ ఇంజినీర్,
ఆంధ్రాయూనివర్సిటీ

















# విద్యార్థులు ప్రతిభ సాధించడాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, జూన్ :** విద్యార్థులు ప్రతిభ సాధించేందుకు ఒక ఛాలెంజ్‌గా నిలబడాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్స్‌లో ఏయూ పూర్వ ఫ్యాకల్టీ, డాక్టర్ కృపాకర్‌పాల్ తాడికొండ జ్ఞాపకార్థం నిర్వహించిన ఇండస్ట్రియల్ ఎప్రోచ్ ఫార్మాసూటికల్ అనలిటికల్‌టెక్నిక్స్ (ఐపిఎటి -2021-22) జాతీయ వెబినార్ సిరీస్‌కు వీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూ లో పి.జి. చదుతువుతున్న విద్యార్థులు 90శాతం మంది ప్రభుత్వం నుండి ఫీజు రీఇంబర్స్‌మెంట్ పొందు తున్న వారేనని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెంది న విద్యార్థులు ప్రతిభ సాధించి ఏయూలో వారికి నచ్చిన కోర్సుల్లో అడ్మిషన్ పొందిన ఘనత ఉందన్నారు. ఈ విద్యార్థులు ప్రతిభ పరిజ్ఞానంం క్రమశిక్షణ కలిగి ఉన్నారని మంచి ఉపాధి పొందిననాడు వర్సిటీతో



పాటు చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు సంతోషంగా ఉంటుం దన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకూ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ సమావేశంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఫార్మసీ విద్యార్థులకు నూటికి నూరు శాతం ఉపాధి కల్పించే విధంగా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నియామకం చేసినట్లు కూడా ఆయన తెలిపారు. పలు ఫార్మా కంపెనీలతో కూడా పరస్పర అవగాహన ఒప్పందాలు జరిగాయ న్నారు. ఫార్మసీ విద్యార్థులకు నూతనంగా మహిళా హాస్టల్ నిర్మాణం చేశామని, 50 గదుల్లో 200 మంది పీజీ, యూజీ విద్యార్థులకు ఇక్కడ వసతి కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా బోయ్స్ హాస్టల్ హర్ష వర్ధనలో 120 మంది ఫార్మసీ విద్యార్థు లకు వసతి కల్పించా మన్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంం ఛైర్‌ప్రొఫెసర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నామన్నారు. ఛైర్ ప్రొఫెసర్లు, ఢిల్లీ ఐఐటీలో తరువాత, ఆంధ్రాయూని వర్సిటీలో ఏకంగా 18 మంది ఛైర్‌ప్రొఫెసర్లను నియమిం చామన్నారు. త్వరలోనే ఆంధ్రా విశ్వవిద్యాలయం శతవార్షిక ఉత్సవాలు నిర్వహించుకొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయం, ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చి దిద్దేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పర్యావ రణ పరిరక్షణ చాలా అవసరమని సూచించారు.



ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఫార్మాలోని 12 వెబినార్ సిరీస్ నిర్వహించిన ఘనత అధ్యాపకులదేనని పేర్కొన్నారు. ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, ఏయూ ఈసీ మెంబర్ డాక్టర్ ఏ.కె.ఎం పవార్, డాక్టర్ ఎ.ఎల్ రవికిషోర్, ఎం.మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఫార్మాకళాశాలలో వైస్ ఛాన్సలర్ మామిడి మొక్క నాటారు.






# ఆంధ్రా యూనివర్సిటీలో సందర్శించిన స్వీడన్ బృందం

## వీసీతో ఇంజినీరింగ్ విద్య సహకారంపై చర్చ



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ను స్వీడన్ కు చెందిన బృందం సందర్శించింది. ఇంజినీరింగ్ లో కొనసాగుతున్న విద్య సహకారంపై చర్చలు జరిపింది. డబుల్ ఎ డిగ్రీ, బ్యాచిలర్ ప్రోగ్రామ్ త్రీ ప్లస్ వన్ ఆంధ్రా యూనివర్సిటి నుంచి బిటెక్ మరియు బిఎస్సీ స్వీడన్ నుంచి బిఎస్సీ 2016 నుంచి బిటిహెచ్ ఏయూ కంప్యూటర్ సైన్స్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిడిబిపిని అందిస్తున్నాయి. ప్రవేశం పొందిన విద్యార్థులు ఏయూ సిఇ తో మూడు ఎ సంవత్సరాల అధ్యయనం స్వీడన్ ఒక సంవత్సరం తప్పనిసర్ అధ్యయనాలు చేస్తారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు బ్యాచిలర్ స్టడీస్ పూర్తి చేసిన తర్వాత బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎ మాస్టర్స్ ప్రోగ్రామ్ను అభ్యసించడానికి గ్యారంటీ సీటును కూడా కలిగి ఉంటారు. ఇంటర్నేషనల్ అ ఫైర్స్ డైరెక్టర్ గురుదత్ వేల్పుల నేతృత్వంలోని బృందం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, డీన్ ఇంటర్నేషనల్ అఫైర్స్ ఆచార్య ఇ. ధనుంజయరావు, ప్రిన్సిపాల్ ఆచార్య పి. శ్రీనివాసరావు, స్వీడన్ అధికారులను సత్కరించారు.

# కెరీర్ అడ్వాన్స్ స్కీమ్(సీఏఎస్)లో అసోసియేట్ ప్రొఫెసర్లుగా 33 మందికి పదోన్నతులు




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం వివిధ కళాశాలైన ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అటానమస్), ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా, ఐఏఎస్ఇలకు చెందిన 33మంది అసిస్టెంట్ ప్రొపె. సర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించారు. పీహెచ్‌డీ ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు కెరీర్ అడ్వాన్స్ స్కీమ్(సీఏఎస్)లో వీరికి పదోన్నతులు లభించాయి. ఇంటర్నల్ ఎవెల్యూషన్, ఎక్స్‌టర్నల్ ఎవెల్యూషన్ చేసిన తరువాత వచ్చిన అర్హతలను పరిగణనలోనికి తీసుకొని ఏయూ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ప్రవేశపెట్టి, సభ్యుల ఆమోదం మేరకు ఈ పదోన్న తులు కల్పించారు. ఎంతో

> పారదర్శకంగా ఈ పదోన్నతులు కల్పించామని వీరందరికీ నా చేతులు మీదుగా పదోన్నతుల కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.
>
> – ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, వైస్‌ఛాన్సలర్ ఆంధ్రా విశ్వవిద్యాలయం

గత కొన్నేళ్లుగా ఆగిపోయిన పదోన్నతులు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, ఏయూ ఎకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. కిషోర్‌బాబులను అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందినవారు అభినందనలు తెలిపారు. ఇప్పటికైనా తమను గుర్తించి పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





# కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



**ఏయూ న్యూస్, జూన్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును కానసీమ జిల్లాకు పెట్టిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్, ఎస్‌టీ, బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆచార్య పి.అర్జున్, థామ్సన్, జె.త్రిమూర్తులు, డాక్టర్ శాంతారావు, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ వెంకట; డాక్టర్ కళ్యాణ్, పి.ప్రసాద్, డాక్టర్ మోహన్ బాబు, బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నియామక ప్రక్రియ

## డిప్యూటి రిజిస్ట్రార్ ఎల్ మంజుల

**ఏయూ న్యూస్ జూన్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్, బోధనేతర ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నా మని డిప్యూటి రిజిస్ట్రార్ (పరిపాలన) ఎల్ మంజుల అన్నారు. గతంలో విడుదల చేసిన నొటిఫికేషన్కు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు పొందుపరిచిన వివరాలు నిశి తంగా పరిశీలించిన పిదప ఈ నెల మూడవ తేదీన మెరిట్ జాబితా ను ఎయూ వెబ్సైట్లో పొందుపరిచామన్నారు. ఈనెల 15వ తేదీ వరకు దీనిపై అభ్యంతరాలను స్వీకరించామన్నారు. వీటిని పరిశీలించి తుదిజాబితాను విడుదల చేస్తామన్నారు. అనంతరం అభ్యర్థులు పంపిన వివరాలు పొందుపరిచి మార్కులు కుల ధృవీకరణ పత్రాలను నిర్ధారణ కొసం పంపడం జరుగుతుందన్నారు. నిర్ధారణ తరువాత అర్హులైన ప్రతి భావంతులైన వారిని ఎంపిక చేస్తామన్నారు.

# ANDHRA UNIVERSITY

## BBA MBA INTIGRATED INTERNATIONAL PROGRAMME

### ANDHRAUNIVERSITY SCHOOL OF INTERNATIONAL BUSSINESS

### ADMISSION NOTIFICATION 2022

Applications are invited for Admission into BBA, MBA (Set Supporting programmme)with Multi entry-exit option as per NEP-2021 offered by AU School of International Business (AUSIB) under RUSA-2.0 Selection Will be based on Group Discussion and personal Interview. Rule of reservation will be adopter as per norms

submission of Online Application : 13-06-2022 onwards

For details pleas visit WWW.audoa.in

DIRECTOR. DOA.AU

# APPGCET-2022

## Post Graduate Common Entrance Tests

(Conducted by Yogi Vemana University, Kadapa on behalf of APSCHE)

APSCHE

### NOTIFICATION

**Online Applications** are invited from the candidates who have passed or appearing for the final semester (year) examination in the qualifying degree for entrance tests and admission into first year of various P.G. Courses (M.A., M.Com., M.Sc., MCJ, M.Lib.Sc., M.Ed., M.P.Ed., M.Sc.Tech etc) offered by Andhra Pradesh State funded Universites and their Constituent/ Affiliated [Government and Private (Aided/Unaided)] Colleges including Minority Educational Institutions in the State. The Entrance test will be conducted online through Computer Based Test (CBT), for further details go through the information brochure available in the wesites: **https://cets.apsche.ap.gov.in** (or) **www.yvu.edu.in**

**Registration Fee** for the single Test is **Rs.850/- for OC, Rs.750/- for BC** and **Rs.650/- for SC/ST/PH** candidates. The fee may be paid at any APOnline Centres or through Payment Gateway (Credit/Debit Cards/NetBanking). For submission of Online application visit the above websites.

### IMPORTANT DATES

| | | |
|---|---|---|
| Date of commencement of online registration & Submission of applications | : | 22.06.2022 |
| Last date for submitting the online application without late fee | : | 20.07.2022 |
| Last date with a late fee of Rs.500/- | : | 25.07.2022 |
| Last date with a late fee of Rs.1000/- | : | 29.07.2022 |
| Commencement of Entrance tests tentatively from | : | 17.08.2022 |

Date : 22.06.2022
Place : Kadapa

Sd/- Prof. Y. NAZEER AHAMMED
Convener, APPGCET-2022, YV University

# సైన్స్ కాలేజి హాస్టల్ వార్డెన్‌గా ఆచార్య రామకృష్ణ



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల హాస్టల్ వార్డన్ గా కెప్టేన్ డాక్టర్ ఎన్ రామకృష్ణ నియమితు లయ్యారు.ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ఉత్తర్వులు అందిం చారు.ఆచార్య ఎన్ రామకృష్ణ ఎయూ గణిత విభాగంలో పేరొందిన ఆచార్యు లుగా తన సేవలు నిర్వహిస్తు న్నారు. ఈసందర్భం గా ఆచార్య ఎన్ శ్రీనివాస రావు, ఆచార్య జి. నానాజీ రావు, ఆచార్య శ్రీని వాసరావు తదితరులు అభినం దనలు తెలిపారు.

## సామాజికంగా వెనుకబడిన యువతలో

# వ్యవస్థాపక నైపుణ్యాలపై సదస్సు

## రెక్టార్ ఆచార్య కె. సమత




**ఏయూ న్యూస్ జూన్:** సామాజి కంగా వెనుకబడిన యువతలో వ్యవ స్థాపక నైపుణ్యాలు పై సిఎస్ఎస్ఐపి లొ గెస్ట్ లెక్చర్ జరిగింది. ఎయూ రెక్టార్ ఆచార్య కె. సమత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ ఎ వ్యాపాం ్మైన విజయవంతం కావాలంటే ఎంట ర్ ప్రేన్యూర్ షిప్ నైపుణ్యాలు అవస రమని సామాజికంగా వెనుక బడిన యువత ఆ నైపుణ్యాలను అల వర్చు కుని సొంతంగా వ్యాపారాలు ప్రారం భించే అవకాశాలను అంది పుచ్చు కొవాలని సూచించారు. తమిళ నాడు లొని సేం ట్రల్ యూనివర్శిటి లొని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ డీన్ ఆచార్య ఎ. చంద్రవె రీహన్, రీసేర్చ్ అసొసియేట్ డాక్టర్ జి. శాంతరావు, డాక్టర్ ఎన్. బాబావలి, డాక్టర్ బి. శివ రామకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ పి. సుబ్బారావు పాల్గొన్నారు.

## గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులుగా

# అచార్య చల్లా రామకృష్ణ

### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్ జూన్:** ఆంధ్ర విశ్వవిద్యా లం గాంధీ అధ్యయన కేంద్రం సంచాల కునిగా ఏయూ జర్నలిజం విభాగం బీఓఎస్ ఛైర్మన్ డాక్టర్ చల్లా రామకృష్ణ నియమితుల య్యారు. జూన్ 25న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుండి ఉత్తర్వులు స్వీకరించారు. గతంలో డాక్టర్ చల్లా రామకృష్ణ ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గాను, జర్నలిజం విభాగవస్త్రం హెడ్‌గాను రీసెర్చ్ ఫోరం సహకన్వీ నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆచార్య చల్లా రామకృష్ణ వైజాగ్ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక సభ్యుడిగా, పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యుడిగాను, ఈ యన పర్యవేక్షణ లో 15 మందికిపరిశోధకులకు డాక్టరేట్‌లు అందజేశారు. పలు జర్నల్స్ ఆయన పరిశోధన పత్రాలు ప్రచురిచారు. సొసైటీ ఆఫ్ ప్రొఫెష నల్, జర్నలిస్టు అసోసియేట్ ఆఫ్ కామన్ వెల్త్ యూనివర్సిటీస్ పిఆర్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బాధ్యతలు నిర్వహించారు.

# ఉత్సాహంగా ఉల్లాసంగా ఒలింపిక్ రన్

## ● 72 ఎకరాల్లో బుష్ క్లీనింగ్ ● ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసి, ఏయూ ఒలింపిక్ క్రీడా మైదానంగా నామకరణం

## ● ఒలింపిక్ రన్‌లో ప్రకటించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి






ఏయూ న్యూస్, జూన్ : అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా విశాఖ ది ఒలింపిక్ అసోసియేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు సంయుక్తంగా గురువారం ఉదయం వైఎంసీఏ బీచ్ రోడ్డు వద్ద ఒలింపిక్ రన్ అట్టహాసంగా జరిగింది ఈ సందర్భంగా ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించారు. ఈ రన్ జి.వి.ఎం.సీ ఆక్వా కాంప్లెక్స్ వరకూ జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ఆచార్య పివీజీడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ మద్దిల పాలెం ఇంజినీరింగ్ హాస్టళ్ల సమీపంలో ముళ్లపొదలతో, కంపోస్ట్‌తో నిండిపోయిన 72 ఎకరాల స్థలాన్ని దాతల సహకారంతో బాగుచేయడం జరిగిందని వీసీ తెలిపారు. ఈ స్థలం క్రీడాకారులకు అందుబాటులో ఉండే విధంగా ఏయూ ఒలింపిక్ క్రీడా మైదానంగా పేరు పెట్టేందుకు నిర్ణయించామని తెలిపారు. అలాగే ఒలింపిక్ భవనం నిర్మాణం గురించి అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. అనంతరం ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశన్న కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంఎల్ఏ గణబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఒలింపిక్ భవనం ఉండేదని, రాష్ట్రం విడిపోయిన తరువాత ఆ భవనం తెలంగాణా రాష్ట్రంలో ఉండిపోయిందన్నారు. మన రాష్ట్రంలో ఒలింపిక్ భవనం ఏర్పాటుకు విశాఖ అనువైన ప్రాంతమని, ఇందుకు ఏయూలో స్థలం కేటాయించాలని కోరారు. ఒలింపిక్ భవనం ఉంటే రెగ్యులర్‌గా క్రీడలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఏయూ వీసీ చేతుల మీదుగా వెయిట్ లిఫ్టింగ్ ఇంటర్‌నేషనల్ రిఫరీ డాక్టర్ కె. సూర్యనారాయణ, హ్యాండ్‌బాల్ కోచ్ ఎస్. అప్పారావు, అథలటిక్ కోచ్ నాగేశ్వరరావులను వీసీ ఘనంగా సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ సాధించిన బాల బాలికలకు ప్రోత్సాహక మెడల్ అందించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఏయూ వ్యాయామవిద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, జిల్లా క్రీడా సంస్థ చీఫ్ కోచ్ ఎన్.సూర్యారావు, ద్రోణాచార్యఅవార్డీ ఐ వెంకటేశ్వరరావు, వివిధ ఒలింపిక్ అనుబంధ క్రీడా సంఘాలు పాల్గొన్నాయి.




















### రాజ్యసభ సభ్యునిగా నియమితులైన
## ఆర్ కృష్ణయ్యకు అభినందన



ఏయూ న్యూస్, జూన్ :: బిసి నాయకులు ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యునిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఏయూ లో బిసి సంఘం నాయకులు కేకు కటింగ్ చేసి ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ చేతులు మీదుగా కేకుకటింగ్ చేసారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి బిసి సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య పి. విశ్వనాథం, ఆచార్య సివి నాయుడు, అధ్యక్షులు జి. రవికుమార్, కార్యదర్శి ఎం. ఉపేంద్రనాయుడు, రాష్ట్ర బిసి సంఘ అధ్యక్షుడు పితాని ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏయూ పూర్వ విద్యార్థి
## మంత్రి తానేటి అనితకు అభినందనలు
### ఎడ్యుకేషన్ విబాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అయిన అయిన మంత్రి తానేటి అనిత జన్మదిన వేడుకలు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కేకు కటింగ్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసారు. అనంతరం తానేటి వనిత ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా విజయం సాదించారని ఆమె 1995 లో ఆంధ్రాయూనివర్శిటిలో పిజి చేసారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసారని, మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా హెూంశాఖ ప్రకృతి విపత్తుల నివారణ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారన్నారు. ఆచార్య పుల్లారావు, డాక్టర్ వెంకట్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శాంతారావు, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ మోహన్ బాబు, బాబ్జి, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ నేవీ అధికారులకు ఎం.టెక్ ప్రోగ్రామ్

**ఏయూ న్యూస్, జూన్ :** ఇండియన్ నేవీ కమీషన్డ్ టెక్నికల్ ఆఫీసర్ల కోసం ఎం.టెక్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. కెప్టెన్ ఎడ్విన్ జ్యోతి, డైరెక్టర్ నేవల్ ఎడ్యుకేషన్ కమాండర్ పి. మనోరమ, ఇండియన్ నేవీ హెచ్ క్యూ న్యూఢిల్లీ అధికార్లు ఆంధ్రాయూనివర్శిటి సందర్శించి వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఎంఓయూ అమలు కోసం ఎం.టెక్ కోసం సంతకాలు చేసారు. ఈకార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా ఆచార్యులు నిలవాలి

- పర్యావరణాన్ని రక్షించడమే భవిష్యత్ తరాలకు మేలు
- ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్




**ఏయూ న్యూస్, జూన్:** పంర్యావరణ రాయబారులుగా ఆచార్యులు నిలవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ హెచ్ఆర్డిసి కేంద్రంలో నిర్వహించిన పర్యవారణ శాస్త్రంపై ఆచార్యుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చేయడం భవిష్యత్ తరాలకు బధ్రంగా అందించడం ఎంతో అవసరమన్నారు. అదే సమాజానికి అందించే నిజమైన సంపదగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించే దిశగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. భూగర్భజాలు శాతం తగ్గిపోవడం, పర్యావరణ క్షీణత సంభవించడం వంటివి పెను సమస్యలుగా మారుతున్నాయన్నారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఆర్డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి. పాల్ తదితరులు ప్రసంగించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులకు సర్టిఫికేట్లను ప్రధానం చేసారు.

# ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్కేటింగ్‌కు ఏయూ జట్టు ఎంపిక



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి స్కేటింగ్ పోటీలుకు ఎయూ స్కేటింగ్ జట్టు ఎంపిక సోమవారం వుడా పార్కు స్కేటింగ్ రింక్ లో జరిగిం ది. ఇన్ లైన్ హాకీ పురుషులు, క్వాడ్ హాకీ, స్కేట్ బోర్డింగ్, రోలర్ స్కేటింగ్, ఫ్రీస్టైల్, స్పీడ్ స్కేటింగ్ మెన్, ఫ్రీ స్కేటింగ్ పురుషులు, మహిళలు విభాగం, సోలో డాన్స్ పురుషులు, మహిళలు, ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఈవెంట్ల లలో క్రీడాకారులను ఎంపికకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ స్ డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ పోటీలను ప్రారంభించారు. జట్టు ఎంపికకు ఇంటర్నేషనల్ కొచ్ ఎస్ లక్షణ్, ఆర్టిస్టిక్ కొచ్ సిం హాద్రి, గంగాధర్, కాలిన్, నయామ్, రాంజీ పాల్గొన్నారు.









# బీఇడి ట్రైనింగ్ విద్యార్థులకు యోగా సాధన

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
## ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ



ఏయూ న్యూస్, జూన్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ లో బిఇడి కోర్సు చేస్తున్న విద్యార్థులు యోగా సాధన చేసారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా ట్రైనర్ప్రాణిక్ హిలర్ విద్యార్థులతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా హిలర్ మాట్లాడుతూ యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు కొంత సమయం యోగా సాధన కు కేటాయించాలన్నారు. యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఏయూ ఐఏఎస ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ మాట్లాడుతూ యోగాడేను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం చాలా మంచి పరిణామంగా పేర్కొన్నారు. మన పూర్వీకులు యోగా సాధన చేసేవారని, మన సంస్కృతి సంప్రదాయాల్లో యోగా ఒక భాగమన్నారు. మనిషిని అత్యున్నత స్థానంలో నిలిపేది యోగా అని పేర్కొన్నారు. డాక్టర్ కెవిఆర్ ప్రశన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆఈట్ దరఖాస్తు గడువు పెంపు

ఏయూ న్యూస్, జూన్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సమీకృత బీటెక్, ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆఈట్-2022 దరఖాస్తుల స్వీకరణకు గడువును జూలై 8వరకూ పొడిగించినట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు తెలిపారు. రూ.750 అపరాధ రుసుముతో జులై 13 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష జులై 17న నిర్వహించి, 20న ఫలితాలు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ప్రవేశాల ప్రక్రియ 23నుండి ప్రారంభిస్తామని ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు తెలిపారు.

### అంతర్జాతీయ చర్చల్లో సమస్యల నివారణకు

# నిపుణుల కమిటీ ఏర్పాటు



ఏయూ న్యూస్, జూన్:అంతర్జాతీయ చర్చలలో తలెత్తే సమస్యలపై ప్రభుత్వానికి సహా యం చేయడానికి నిపుణుల సలహా కమిటీ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ఉచిత వాణజ్య ఒప్పందాలు కమిటీలో 31 మంది సభ్యులు ప్రీమియర్ విశ్వవిద్యా లయాలు మంత్రిత్వ శాఖలు పరిశ్ర ామల సమూహాలకు చెందిన వివిధ ఐపిఆర్ చైర్‌ల నుంచి తీసుకున్నారు. వీరు వాణిజ్యచర్చల సమయంలో భారత వైఖరిని ప్రదర్శించడానికి డిపిఐఐటి కి వెన్నెముఖగా వ్యవహిస్తారు. ఈ కమిటీ శ్రుతి సింగ్ ఐఎస్, జాయింట్ సెక్రటరీ ఐపిఆర్, డిపిఐఐటి ఆధ్వర్యం లో చీఫ్ నెగోషియేటర్‌గా పనిచేస్తుంది. ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి డిపిఐఐటి కోరిన నామినేషనల్ కు వర్కింగ్ గ్రూప్ సభ్యునిగా పరిగణించేందుకు ఆంధ్రా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ నామినేట్ చేశారు. డిపిఐఐటి నామినేషన్ ఆమో దించింది. నిపుణుల సంప్రదింపుల కమిటీలో వర్కింగ్ గ్రూప్ సభ్యులలో ఒకరిగా ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం ను నియమించింది. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ఆచార్య హెచ్ పురుషోత్తం ను అభినందించారు.